RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను ఆసక్తి
ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి
చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 74 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 7 శుక్రవారం,జూన్,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## "క్వాలిటీ సర్టిఫికెట్"ను పరిచయం చేసిన ఆశీర్వాద్ ఆటా

- ఆశీర్వాద ఆటా నూతన ప్రచారకర్తగా ప్రముఖ నటి స్నేహ
- దక్షిణ భారతదేశం లో నూతన టీవీసీ తో ఆశీర్వాద్ ఆటా ప్రచారం
- నాణ్యత ప్రమాణాలపై హామీతో ఆశీర్వాద్ ఆటా





వరంగల్ ,జూన్ ,5 ( నగరనిజం) : భారతదేశపు ప్రముఖ గోధుమ పిండి బ్రాండ్ గా పేరుగాంచిన ఆశీర్వాద్ ఆటా దక్షిణ భారతదేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ ఆంధ్రప్రదేశ్ లలో 'క్వాలిటీ సర్టిఫికెట్' ప్రారంభంతో 'నాణ్యత హామీ'ని పునర్నిర్వచిస్తోందని ఐటీసీ ఫుడ్స్ స్టేపుల్స్ అడ్జసెన్సీస్ అధికారి అనుజ్ కుమార్ రుస్తగి చెప్పారు. 'నాణ్యత హామీ? పేరుతో గురువారం నూతన టీవీసీను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశీర్వాద్ తమ దీర్ఘకాల సంబంధంతో ప్రసిద్ధి చెందిన నటీమణి స్నేహాను తమ బ్రాండ్ అంబాసిడర్ గా పునః పరిచయం చేసిందన్నారు.దక్షిణ భారతదేశం అంతటా చాలా కుటుంబాల్లో సర్వ సాధారణంగా ఉపయోగించే పదార్థం ఆటా కాబట్టి, తమ కుటుంబం కోసం ఉత్తమమైన ఉత్పత్తిని ప్రజలు ఎంపిక చేయడాన్ని నిర్థారించడానికి సేకరణ నుండి ప్యాకేజింగ్ వరకు వివిధ నాణ్యతా ప్రమాణాలను నెరవేర్చే సరైన ఉత్పత్తిని ఎంచుకోవడం తప్పనిసరి అన్నారు.ఆశీర్వాద్ ఎల్లప్పుడూ తమ వినియోగదారులకు రాజీలేని నాణ్యతను అందిస్తుందని, కానీ వినియోగదారులకు చాలా ఎంపికలు ఉన్న కారణంగా, ప్రతి ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ ఆటా ప్యాక్ ఇప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్ తో అందజేస్తున్నామన్నారు. ఇది తన నాణ్యతా ప్రమాణాల గురించి రాతపూర్వకమైన హామీని, నాణ్యతను నిర్థారించడానికి రోజూ నిర్వహించే పరీక్షల వివరాలను అందిస్తుందని చెప్పారు.ఆశీర్వాద్ తో, శ్రేష్టతకు హామీ చేకూరడమే కాకుండా భరోసా కూడా ఇవ్వబడుతుందని, గింజ నుండి ఆటా వరకు శ్రేష్టత యొక్క ప్రయాణాన్ని ప్రధానాంశంగా చూపించే పలు అంశాలను సర్టిఫికెట్ తెలియచేస్తుందన్నారు.గోధుమపిండి స్వచ్ఛత 100 శాతం గోధుమపిండి 0 శాతం మైదా కలిగి ఉండి, పోషకాహార విలువలు, ఫైబర్ మరియు ప్రోటీన్ తో ఆశీర్వాద్ వారి 'క్వాలిటీ సర్టిఫికెట్' తెలియచేస్తుందని, ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీఆటా యొక్క ప్రతి ప్యాక్ ఉత్తమమైన పద్ధతులు రూపొందించబడుతుందని చెప్పారు.

## "ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం"




ఇబ్రహీంపట్నం, జూన్, 5, (నగరనిజం) : ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకము (ఎన్ఎస్ఎస్) మరియు వృక్ష శాస్త్రాల విభాగము ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎస్.రాధికతో కలిసి అధ్యాపకులు మొక్కలు నాటారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రాధిక మాట్లాడుతూ... మొత్తం భూభాగంలో 33 శాతం అడవులు ఉండాలి కానీ మన దేశంలో కేవలం 22 శాతం మాత్రమే ఉన్నాయన్నారు. తెలంగాణలో 21 శాతం మాత్రమే ఉన్నాయన్నారు. అడవులు తక్కువవడం వలన అనవృష్టి అతివృష్టి మరియు భూగోళం వేడెక్కడం (గ్లోబల్ వార్మింగ్) లాంటి సమస్యలు ఏర్పడతాయని ద్వారా ఆహార కొరత ఏర్పడే అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. అందువలన ప్రతి ఒక్కరు తమ వంతు కర్తవ్యంగా మొక్కలు నాటడమే కాకుండా వాటిని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి డాక్టర్ రచన అధ్యాపకులు డి.వి. రావు, జీ.రవికుమార్, డాక్టర్ సురేఖ, డాక్టర్ ఎన్. సురేష్, డాక్టర్ టి కృష్ణ, డాక్టర్ డిఎస్ఎస్ఆర్ కృష్ణ, డాక్టర్ నర్సింగ్ రావు, డాక్టర్ శంకర్, డాక్టర్ నీలిమ, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## వివిధ వివాహ శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కోన రాజశేఖర్



జూన్ 5, (నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలోని వివిధ గ్రామాలలో వివాహ శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన జికేఆర్ ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ నాయకుడు కోన రాజశేఖర్.ఈ సందర్భంగా కోయిల్ సాగర్ గ్రామ వాస్తవ్యులు కాసారం అనసూయ చెన్నయ్య కుమారుడు ప్రవీణ్ కుమార్ వివాహానికి మరియు అడవి అజిలాపురం నక్క ఆంజనేయులు కుమారుడు వివాహానికి మరియు పెద్దరాజమూర్ గ్రామ వాస్తవ్యులు ఎర్రోళ్ల పుష్పలత సత్యనారాయణ దంపతుల పుత్రిక మాన్విక వివాహానికి మరియు వివిధ వివాహ శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కోన రాజశేఖర్.ఈ కార్యక్రమంలో మండల ఓబీసీ అధ్యక్షులు గోపాల్,కోయిల్ సాగర్ మాజీ సర్పంచ్ వెంకటేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హన్మేషా చారి,కోయిల్ సాగర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నాగిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కథలప్ప మరియు రాజు గౌడ్,మోహన్,ఖాజా పాషా,హనుమప్ప,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను ప్రజల సద్వినియోగం చేసుకోవాలి

- కందుకూరు తహసిల్దార్ గోపాల్




మహేశ్వరం జూన్ 05, (నగరనిజం), :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు మండల తహసిల్దార్ గోపాల్ పేర్కొన్నారు. కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కారానికి ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు. భూభారతి ద్వారా భూముల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభవత్ కృష్ణ నాయక్, మాజీ జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, పంచాయతీ సెక్రటరీ రాజు గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుక్క పాండురంగ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## గుడిబండలో ఉచిత క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు



జూన్ 5 (నగరనిజంప్రతినిధి):మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండల కేంద్రంలోని గుడిబండ గ్రామంలో క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా క్షయవ్యాధి అనుమానితులను గుర్తించి, అనుమానితులకు ఉచిత ఎక్స్ రే క్యాంపు నిర్వహించారు. భారతదేశంలో విస్తరిస్తున్న అనేక వ్యాధులలో ఈ క్షయవ్యాధి ఒకటి.ఇది మైక్రో బాక్టీరియ ట్యూబర్ క్యూలోసిస్ అనే సూక్ష్మజీవి ద్వారా సంభవించే అంటూ వ్యాధి.ఈ క్యాంపులో గోపన్ పల్లి,గుడిబండ, మినీగోని పల్లి గ్రామాలకు చెందిన సుమారుగా 50 మందికి తేమడ పరీక్ష మరియు ఉచిత ఎక్స్ రే తీయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్ కుమార్,ఎంపీహెచ్ఈఓ రాజన్న, సత్యామ్మ,పిహెచ్ఎన్ బంగారమ్మ, ఆశ వర్కర్లు,డిటిసివో సిబ్బంది, రాజు,ఎస్టిఎల్ సి,తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం

- రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి
- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- గొల్లపల్లి గ్రామ పంచాయతీలో రెవెన్యూ సదస్సు





రంగారెడ్డి ప్రతినిధి, జూన్ 5 ( నగరనిజం ) : భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి చేపట్టిన నూతన ఆర్ఓఆర్ భూభారతి చట్టం-2025 అమలులో భాగంగా జరుగుతున్న రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. గురువారం శంషాబాద్ మండలం గొల్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించి భూభారతి కొత్త ఆర్ఓఆర్ 2025 చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఆగస్టు 14వ తేదీ లోపు భూభారతి కింద వచ్చిన అన్ని అర్జీలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు గ్రామాలలో అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వ పరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయిన అనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకు రైతులు, ప్రజలు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మాలో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేందర్ నగర్ వెంకట్ రెడ్డి, తహసీల్దార్ రవీందర్, రెవిన్యూ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం

- పర్యావరణాన్ని కాపాడుతామని
- మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్





షాద్నగర్ ప్రతినిధి జూన్ 5 నగర నిజం కొత్తూర్ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో 100 రోజుల ప్రణాళిక ప్రతిజ్ఞ, ర్యాలీ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది మరియు 11వ వార్డులో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించారు. వాతావరణ మార్పులు, కాలుష్యం గ్లోబల్ వార్మింగ్ నుంచి భూమిని కాపాడేందుకు చెట్లు నాటడం, నీటిని ఆదా చేయడం, ప్లాస్టిక్ వాడకం తగ్గించడమే సరైన మార్గం అని అన్నారు. చిన్న చర్యలతోనే పెద్ద మార్పు సాధ్యమవుతుంది మన భూమిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎన్. బాలాజీ, వైస్ చైర్మన్ డోలి రవీందర్ , కౌన్సిలర్లు మాదారం నరసింహ గౌడ్, బ్యాగరి ప్రసన్నలత యాదయ్య , జె అనిత శ్రీనివాస్ గారు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# దేవరకద్ర ఎమ్మెల్యే జీయంఆర్ ఆదేశాల మేరకు అడవి అజిలాపూర్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



జూన్ 5,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మరియు మండల పార్టీ అధ్యక్షుడు అంజల్ రెడ్డి ఆదేశాల ఆదేశాల మేరకు దేవరకద్ర మండలం అడవిఅజిలాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మహబూబ్ అలీ కుటుంబనికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రామ కాంగ్రెస్ నాయకులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అడివిఅజిలాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యషుడు జి.చిన్నయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు గౌడ్,ఓబీసీ అధ్యక్షుడు ఈద శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు దినేష్ చారి,గోపాల్ మరియు గ్రామ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# గొట్టిపర్తి భాస్కర్‌కు అంతర్జాతీయ అవార్డ్




యాదగిరిగుట్ట జూన్ 5 (నగరనిజం న్యూస్ ) అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇండో – యూకే గ్రీన్ బయో డైవర్ సిటీ అడ్వకేట్ క్స్ లెన్స్ అవార్డు – 2025 ను ఎస్.వీ.ఎన్ డిజిటల్ స్కూల్ వ్యవస్థాపకులు గొట్టిపర్తి భాస్కర్ గురువారం తెలంగాణ, ఏపీ రాష్ట్రాల బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ చేతుల మీదుగా అందుకున్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని హయగ్రీవ వేద పాఠశాల ఆవరణలో జరిగిన నవగ్రహ వన ప్రతిష్టా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని అవార్డును అందజేశారు. ఎకో ప్రమోటర్ గా గొట్టిపర్తి భాస్కర్ చేస్తున్న సేవలను గుర్తించిన ఈసీజీ ఇండో యూకే గ్రీన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. గత 30 సంవత్సరాలుగా ఎస్.వీ.ఎన్ విద్యా సంస్థ ద్వారా వేలాది మొక్కల నాటడంతోపాటు ప్రస్తుతం ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షునిగా ఆయన విశేష సేవలందిస్తున్నారని కొనియాడారు. గొట్టిపర్తి భాస్కర్ మొక్కలను నాటడంలోనూ, మొక్కలను నాటి సంరక్షించడంలోనూ విశేషమైన కృషి చేశారని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఏఎస్ అధికారి లక్ష్మీకాంతం, ఈసీజీ ఇండో యూకే అధ్యక్షులు డాక్టర్ రవీందర్ కార్యదర్శి మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు పేపర్ కప్పులకు బదులుగా గాజు గ్లాసులు వాడాలి




హైదరాబాద్ జూన్ 5 (నగరనిజం న్యూస్): పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా గురువారం సాయంత్రము సికింద్రాబాద్లోని హోటల్లో పర్యవేక్షించి పేపర్ కప్పులకు బదులుగా గాజు గ్లాసుల వాడుతున్న ఆ హోటల్ మేనేజర్ కు కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ డి గోపాల్ నారాయణ చెట్టుకుండి తో గౌరవం గా సన్మానం చేసారు.ప్రతి హోటల్లో గాజు గ్లాసులను వాడటం జరగాలని ఆ హోటల్ యజమాని గాని మేనేజర్ కు బహుమతి కన్స్యూమర్ అసోసియేషన్ ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈగాజు గ్లాస్ వాడటం వల్ల ఆరోగ్యంగా ఉంటారని చెట్లను ప్రతి హోటల్స్ లోకుండీల రూపంలో గ్రౌండ్స్ లో పెంచడం వ్యాపారానికి శుభం అని పర్యావరణ పరిరక్షణవేదిక తెలియజేసారు.

# లోహ విజ్ఞానంపై వూట్జ్ ది ఫర్గాటెన్ మెటల్ క్రాఫ్ట్ ఆఫ్ డెక్కన్ గ్రంధం ఆవిష్కరణ

- అత్యంత నాణ్యమైన ఉక్కు లోహం కూడా ఉత్పత్తి లో తెలంగాణ అగ్రగామీ
- గ్రంధాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూదనా చారి




హైదరాబాద్ జూన్ 5 (నగర నిజం న్యూస్ ) లోహ విజ్ఞానం పై రూపొందించిన డా, శ్రీపెరుందురు జైశంకర్ రాసిన వూట్జ్ ది ఫర్గాటెన్ మెటల్ క్రాఫ్ట్ ఆఫ్ డెక్కన్ గ్రంధం ఆవిష్కరణ పబ్లిక్ గార్డేన్ లలితా కళాతోరణం లో జరిగింది . జాతీయ విశ్వకర్మ ఎంప్లాయిస్, ప్రొఫెషనల్స్ అసోషియేషన్ జాతీయ అధ్యక్షులు ఏ. పద్మాచారి అధ్యక్షతన జరిగిన ఆధ్వర్యంలో జరిగిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్సీలు సిరికొండ మధుసూదనాచారి, దాసోజు శ్రవణ్ లు ముఖ్య అతిధులుగా హాజరయి పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మధుసుదనాచారి మాట్లాడుతూ "ప్రపంచంలో అత్యంత నాణ్యమైన కత్తుల తయారీకి ప్రధాన కేంద్రం డమాస్కస్.అయితే, ఈ కత్తుల తయారీకి తెలంగాణలో ఉత్పత్తయ్యే ఉక్కును డమాస్కస్ దిగుమతి చేసుకునేది. పైగా, ఒక ముద్ద ఉక్కు కు పది రేట్ల బంగారు ముద్దలను మన తెలంగాణా ఉక్కు తయారీ దారులకు అందచేసే వారట. ఆరువేల సంవత్సరాలకు పూర్వమే తెలంగాణలో ప్రపంచంలోనే అత్యంత మేలు రకమైన ఉక్కు తయారీ కావడంతోపాటు ప్రపంచంలోని పలు దేశాలకు ఎగుమతి చేసేవారట" ఈ అంశాలతోపాటు ఎంతో విలువైన సమాచారాన్ని వూట్జ్ ది ఫర్గాటెన్ మెటల్ క్రాఫ్ట్ ఆఫ్ డెక్కన్ అనే గ్రంధంలో పేర్కొన్నారు. తెలంగాణా కేవలం సాంస్కృతికంగా, చారిత్రకంగా ఉన్నత చరిత్ర కలిగిన తెలంగాణలో అత్యంత నాణ్యమైన ఉక్కు లోహం కూడా ఉత్పత్తి చేసేదని ఆధారాలతో సహా రూపొందించిన ఈ పుస్తకం మంచి పరిశోధనా గ్రంధం గా ఉపయోగపడుతుందని అన్నారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ, ప్రస్తుత నిచ్చెనమెట్ల సమాజంలో అద్భుత కళాకారులుగా, నిర్మాణ ప్రతిభ వున్నా విశ్వబ్రాహ్మలు శూద్రులుగా విభజించబడి అణగారిన కులాలుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజానికి నాగరికత నేర్పిన విశ్వ బ్రాహ్మణుల గొప్పతనంపై ఈ గ్రంధంలో అద్భుతంగా పేర్కొన్నారని అన్నారు. గ్రంథ రచయిత శ్రీపెరంబుదూరు జైకిసాన్ తెలంగాణాలో ఉక్కు లోహ పరిశ్రమ పరిణామంపై వివరించారు. ఆంగ్లంలో వూట్జ్ అని పిలిచే ఉక్కును భారత దేశంలో అత్యంత పదునైన ఆయుధాలు తయారు చేయడానికి ఉపయోగించేవారు. ఈలోహం అధిక కర్బనం కలిగిఉంటుంది. ఇది, ఇనుములాగా మెత్తనైనా లోహం కాదు. ఇనుప ముక్కలను అతి ఉష్ణోగ్రత దగ్గర కరిగించి కర్బనం జోడించి ఉక్కుగా తయారు చేస్తారు. దీనితోనే కత్తులు, చాకులు, పదునైన ఆయుధాల తయారీకి ఉపయోగించేవారు. ఈ ఉక్కును గుజరాత్ లోని క్యాచ్ ఓడరేవుద్వారా పర్షియన్ జలసంధి మీదుగా డమాస్కస్ కు రవాణా చేయబడి సిరియాలో ఆయుధాలు తయారు చేసేవారు. కచ్ మీదుగా ఎగుమతి చేసినందున ఈ లోహాన్ని కచ్చి లోగా పిలిచే వారట. 1750 లో డమాస్కస్ లో మన లోహంతో కత్తులు, ఆయుధాల తయారీ నిలిచిపోయిందని ఈ గ్రంధంలో సవివరంగా తెలిపారు.మహమ్మద్ ప్రవక్త వాడిన ఖడ్గాన్ని 'మొహోన్నద్' అని పిలిచేవారు. మొహోన్నది అంటే మంచి భారతదేశం ఉక్కుతో తయారుచేసిన ఖడ్గమని అర్ధం. ఇక, మనదేశంలో గుప్తుల కాలం క్రీ.శ. 400 లో నిర్మించిన ఢిల్లీ ఇనుప స్తంభం, ఒరిస్సాలోని కోణార్క్ దేవాలయం లో సుమారు 50 నుండి 60 టన్నుల బరువైన దాదాపు 60 ఇనుప స్తంబాలు, ఇప్పటికీ కానవచ్చే ఎన్నో ఫిరంగులు తుప్పుపట్టకుండా ఉంది మన పూర్వీకుల లోహ నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. Wootz The Forgotten Metal Craft of Deccan అనే ఈ పుస్తకంలో మొదటి అధ్యాయంలో తెలంగాణ సంక్షిప్త చరిత్ర, ఈ ప్రాంతంలోని ఉక్కు భౌతిక సంస్కృతీ, వివిధ ప్రాంతాల్లో తుప్పుపట్టని ఉక్కు స్తంబాలు, ఫిరంగులు, విశ్వా కర్మల వృత్తి నైపుణ్యం తదితర అంశాల గురించి వివరించారు. రెండు అధ్యాయంలో తెలంగాణాలో పెద్ద రాతి సమాధుల యుగంగురించి, క్రీ.పూ. 6 వేలసంవత్సరాల నాడు ఇక్కడ కనిపించే ఇనుప సంస్కృతిని వివరించారు. మూడవ అధ్యాయంలో తెలంగాణలో అధికంగా ఉక్కు ఆధారిత వస్తువులు తయారయ్యే గ్రామాలు, చిన్న పట్టణాల గురించి వివరించారు. కర్ణాటక, తమిళ నాడు, తెలంగాణా లో ఉక్కు తయారీలో తేడాలున్నాయని, తెలంగాణలో ఉక్కు తయారీలో ఉక్కు ముద్దలకు 1 % నుండి 2 % కార్బనం కలిపేవారు. ఇతర రాష్ట్రాలల్లో ఇది, 0 .8 నుండి 1 .2 కర్బనం కలిపే వారు. అందుకే, తెలంగాణా ఉక్కు అత్యంత ప్రామాణికమైనది. తెలంగాణా లో ఉక్కు లోహానికి సంబందించిన అనేక అంశాలను తెలియ చేసే ఈ పుస్తకం మెటల్స్ పై పరిశోధన చేసే స్కాలర్స్ కు, పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతుంది. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వ భ్రమణ సంగం రాష్ట్ర అధ్యక్షులు వేములవాడ మదన్ మోహన్, సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ కన్నెకంటి వెంకట రమణ, హైదరాబాద్ డీఆర్ఓ వెంకటా చారి, రాజేందర్ రెడ్డి, వి. రఘునాథ్, రఘువీర్ ప్రతాప్, పెండోట శ్రీను, తంగెళ్ల పల్లి రవికుమార్, కిరణ్ కుమార్, బుద్దారం సుధాకర్, శాంతి కృష్ణ, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# మాతృదేవోభవ సత్సగ్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ పామిడి నవీన్



హైదరాబాద్ జూన్ 5 (నగరనిజం ) మాతృదేవోభవ సత్సంగ్ ఆశయాలకు ఆకర్షితుడై న ఆఫ్ ఫై నైట్ ఇన్ఫో సొల్యూషన్స్ వెబ్సైట్ సంస్థ ఎండి పామిడి నవీన్ పై నైట్ ఇన్ఫో సొల్యూషన్ కార్పొరేట్ ఆఫీస్ శరణ్య భవన్ నాగార్జున హిల్స్ పంజాగుట్టలో మాతృదేవోభవ సత్సగ్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ గా పత్రాన్నిస్వీకరించారు. అలాగే బాధ్యతను సగౌరవంగా అందరి సమక్షంలో బాద్యతలు చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ సంస్థను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి పరచాలని తన సంకల్పమన్నారు. అందుకు గాను మొదటగా ఉచితంగా మాతృదేవోభవ సత్సగ్ సంస్థ కు వెబ్సైట్ ను తయారు చేయించానన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మదన్ మోహన్ నాయుడు , సామాజికవేత్త గౌరవ అతిథులు సుధాకర్ గుప్తా , మాతృదేవోభవ సత్సంగ్ వ్యవస్థాపకులు కేబి శ్రీధర్ , ఉదయలక్ష్మి నేషనల్ చీఫ్ జనరల్

# పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన పొంగులేటి సుధాకర్ రెడ్డి



**చెన్నయ్ జూన్ 5 (నగరనిజం న్యూస్ ) ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, 'మా కే నామ్ సే ఏక్ పెడ్' పేరిట తమిళనాడులోని నర్సింగిలోని మంచిరేవుల గ్రామంలోని గ్రీన్ వ్యాలీలో మాజీ ఎమ్మెల్సీ, బిజెపి జాతీయ సహ ఇన్‌చార్జ్ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ,వాతావరణ మార్పులపై పోరాటం, జీవ వైవిధ్య పరిరక్షణ, భవిష్యత్ తరాలకు హరిత భూమిని అందించేందుకు వ్యక్తిగత మరియు సామూహిక బాధ్యత ఎంతగానో అవసరమని పేర్కొన్నారు.**

# ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ఉద్యమకారుల పట్ల కాలయాపన చేయడం సరైంది కాదు
- సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు స్పష్టమైన హామీ ఇవ్వాలి
- ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపల్లి విరేష్ కుమార్



ఇబ్రహీంపట్నం, జూన్ ,5 ( నగరనిజం) : తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపల్లి విరేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేశామని గుర్తు చేశారు. ఉద్యమకారులకు ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలన్నారు. ఉచిత బస్ పాస్, పెన్షన్, ఆరోగ్య శ్రీ తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రతి ఉద్యమకారుడికి గుర్తింపు కార్డు ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వంలో కేసిఆర్ ఉద్యమకారులను పూర్తిగా విస్మరించారని, ఉద్యమకారుల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో ఏ ఒక్క నాయకుడికి సరైన గౌరవం దక్కలేదన్నారు. ఉద్యమకారులు నాటి నుండి నేటి వరకు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైన ఉద్యమకారులను సీఎం రేవంత్ రెడ్డి అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు. ఇంకా ఉద్యమకారుల పట్ల కాలయాపన చేయడం సరైంది కాదన్నారు. ఎన్నికల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యమకారుల పట్ల సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వంలోనైన ఉద్యమకారులకు సరైన గౌరవం దక్కుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యమకారులకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.

# 'క్వాలిటీ సర్టిఫికెట్'ను పరిచయం చేసిన ఆశీర్వాద్ ఆటా

- ఆశీర్వాద ఆటా నూతన ప్రచారకర్తగా ప్రముఖ నటి స్నేహ
- దక్షిణ భారతదేశం లో నూతన టీవీసీ తో ఆశీర్వాద్ ఆటా ప్రచారం
- నాణ్యత ప్రమాణాలపై హామీతో ఆశీర్వాద్ ఆటా




కరీంనగర్ జూన్ 5 ( నగరనిజం) : భారతదేశపు ప్రముఖ గోధుమ పిండి బ్రాండ్ గా పేరుగాంచిన ఆశీర్వాద్ ఆటా దక్షిణ భారతదేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ ఆంధ్రప్రదేశ్ లలో 'క్వాలిటీ సర్టిఫికెట్' ప్రారంభంతో 'నాణ్యత హామీ 'ని పునర్నిర్వచిస్తోందని ఐటీసీ ఫుడ్స్ స్టేపుల్స్అడ్జసెన్సీస్ అధికారి అనుజ్ కుమార్ రుస్తగి చెప్పారు. 'నాణ్యత హామీ? పేరుతో గురువారం నూతన టీవీసీను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశీర్వాద్ తమ దీర్ఘకాల సంబంధంతో ప్రసిద్ధి చెందిన నటీమణి స్నేహాను తమ బ్రాండ్ అంబాసిడర్ గా పునః పరిచయం చేసిందన్నారు.దక్షిణ భారతదేశం అంతటా చాలా కుటుంబాల్లో సర్వ సాధారణంగా ఉపయోగించే పదార్థం ఆటా కాబట్టి, తమ కుటుంబం కోసం ఉత్తమమైన ఉత్పత్తిని ప్రజలు ఎంపిక చేయడాన్ని నిర్ధారించడానికి సేకరణ నుండి ప్యాకేజింగ్ వరకు వివిధ నాణ్యతా ప్రమాణాలను నెరవేర్చే సరైన ఉత్పత్తిని ఎంచుకోవడం తప్పనిసరి అన్నారు.ఆశీర్వాద్ ఎల్లప్పుడూ తమ వినియోగదారులకు రాజీలేని నాణ్యతను అందిస్తుందని, కానీ వినియోగదారులకు చాలా ఎంపికలు ఉన్న కారణంగా, ప్రతి ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ ఆటా ప్యాక్ ఇప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్ తో అందజేస్తున్నామన్నారు. ఇది తన నాణ్యతా ప్రమాణాల గురించి రాతపూర్వకమైన హామీని, నాణ్యతను నిర్ధారించడానికి రోజూ నిర్వహించే పరీక్షల వివరాలను అందిస్తుందని చెప్పారు.ఆశీర్వాద్ తో, శ్రేష్టతకు హామీ చేకూరడమే కాకుండా భరోసా కూడా ఇవ్వబడుతుందని, గింజ నుండి ఆటా వరకు శ్రేష్టత యొక్క ప్రయాణాన్ని ప్రధానాంశంగా చూపించే పలు అంశాలను సర్టిఫికెట్ తెలియచేస్తుందన్నారు.గోధుమపిండి స్వచ్ఛత 100 శాతం గోధుమపిండి 0 శాతం మైదా కలిగి ఉండి, పోషకాహార విలువలు, ఫైబర్ మరియు ప్రోటీన్ తో ఆశీర్వాద్ వారి 'క్వాలిటీ సర్టిఫికెట్' తెలియచేస్తుందని, ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీఆటా యొక్క ప్రతి ప్యాక్ ఉత్తమమైన పద్ధతులు రూపొందించబడుతుందని చెప్పారు.

# బస్వాయపల్లి లో జరిగిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న దేవరకద్ర తాసిల్దార్



జూన్ 5,(నగరనిజం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుంది.ఈ రెవెన్యూ సదస్సులో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం బస్వాయిపల్లి గ్రామంలో గురువారం రోజు భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ రెవిన్యూ సదస్సుకు దేవరకద్ర తాసిల్దార్ కృష్ణయ్య మరియు ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తాసిల్దార్ కృష్ణయ్య మాట్లాడుతూ గతంలో ఉన్నధరణి పోర్టల్ లోపాలను సరి చేస్తూ కొత్తగా తెలంగాణ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని,ఈ కొత్త రెవిన్యూ చట్టం ప్రకారం భూమి సమస్యలు తక్షణమే పరిష్కరించడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో రెవిన్యూ అధికారులు,బస్వాయిపల్లి గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

- ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టి,పర్యావరణాన్ని కాపాడాలి
- గండిపేట వెల్ఫేర్ సొసైటీ మెంబెర్ రాజశ్రీ పిన్నమనేని






మొయినాబాద్ మున్సిపాలిటీ, జూన్,05( నగర నిజం)ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పునస్కరించుకొని మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరులో గండిపేట్ వెల్ఫేర్ సొసైటీ ఎన్ జి ఓ( ఎస్ డబ్లు ఎమ్ యూనిట్) ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా గండిపేట వెల్ఫేర్ సొసైటీ మెంబెర్ రాజశ్రీ పిన్నమనేని మాట్లాడుతూ.. ఉస్మాన్ సాగర్ మరియు హిమాయత్ సాగర్ రిజర్వాయర్ల చుట్టుపక్కల గ్రామాలలో మేము మున్సిపాలిటీల నుండి సేకరించిన చెత్త నుండి తడి, పొడి మరియు తిరస్కరణ వ్యర్థాలను ప్రాసెస్ చేసి పర్యవరాన్ని సంరక్షిస్తుంటాము . మొయినాబాద్ మున్సిపాలిటీలోని గండిపేట పక్కన ఉన్న చిల్కూర్ గ్రామంలో అలాంటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగింది చిలుకూరు లో ప్రభుత్వానికి చెందిన స్థలం పక్కనే ఉన్న భూమిలో డంపింగ్ చేయడంతో చుట్టుప్రక్కల భూములు, నీరు కలుషితం అవుతున్నాయి కాబట్టి ఈ భూమిని చదును చేసి పార్కుగా మార్చాలని , జవహర్ నగర్‌లోని వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌కు చెత్తను బదిలీ చేసి, వ్యర్థాలను ప్రాసెస్ చేయాలని రామ్‌కి ఎన్విరో ఇంజనీర్స్ లిమిటెడ్‌ని మేము కోరాము. చెత్తను వెస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌కి తరలించినందుకు రామ్‌కీకి కృతజ్ఞతలు తెలుపుతున్నాము.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న క్లీనప్ మరియు ప్లాంటేషన్ డ్రైవ్‌ని నిర్వహించి, కొత్త సదుపాయంలో కార్యకలాపాలను ప్రారంభించాము.

# ‘ ప్రతి ఒక్కరూ స్వశక్తితో ఎదగాలి ‘

- నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- రాగన్నగూడలో మద్రాస్ ఫిల్టర్ కాఫీ సెంటర్ ప్రారంభం





ఇబ్రహీంపట్నం, జూన్ 5 (నగరనిజం) : ఇబ్రహీంపట్నం, జూన్ 5 (నగరనిజం) : ప్రతి ఒక్కరూ స్వశక్తితో ఎదగాలని, స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం తుర్కయాంజాల్ మున్సిపల్ పరిధిలోని రాగన్నగూడలో సామ వెంకట్ రెడ్డి, దిలీప్ లు స్వయం ఉపాధి కోసం నూతనంగా ఏర్పాటు చేసిన మద్రాస్ ఫిల్టర్ కాఫీ సెంటర్ ను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధితో వివిధ వ్యాపార రంగాలలో రాణించి, యువతకు ఉపాధి కల్పించే విధంగా ముందుకు సాగాలని వ్యాపార నిర్వాహకులకు సూచించారు. వ్యాపార రంగంలో రాణించేందుకు శ్రమించాలని, దానితో ఉపాధి పొందడంతో పాటు మరో నలుగురికి ఉపాధి చూపించిన వారవుతారని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రణాళిక బద్ధంగా ఎదిగి తమ ఆర్థిక స్థిగతులను మెరుగుపరుచుకోవాలని అన్నారు. వినియోగదారులకు నాణ్యమైన టీ, కాఫీలను అందించాలని, వినియోగదారుల మన్ననలు పొందాలని కాఫీ సెంటర్ నిర్వాహకులకు సూచించారు. వ్యాపారం మంచి లాభాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. నాణ్యతతో కూడిన టీ, కాఫీలను వినియోగదారులకు అందించి, వినియోగదారుల మన్ననలు పొందాలని సూచించారు. యువత స్వయం కృషితో ఎదగడం హర్షనీయమన్నారు. అనంతరం కాఫీ సెంటర్ నిర్వహకులను ఆయన అభినందించారు. అనంతరం నిర్వహకులు సామ వెంకట్ రెడ్డి, దిలీప్ లు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తదితరులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూధన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సామ భీంరెడ్డి, రేవల్లి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల రాజశేఖర్ రావు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సికిందర్ రెడ్డి, నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 27న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సర్వసభ్య సమావేశము



నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 5 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రమ్)ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నాగర్ కర్నూల్ జిల్లా సర్వసభ్య సమావేశము జిల్లా కలెక్టర్ మరియు ప్రెసిడెంట్ గారి ఆదేశాల మేరకు ఈనెల 27వ తేదీన జిల్లా కేంద్రంలో జిల్లా సర్వసభ్య సమావేశమును నిర్వహిస్తున్నట్లు రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా మావేశ మందిరము నందు ఏర్పాటు చేయుటకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సర్వసభ్య సమావేశమును ఏర్పాటు చేయనైనది. కావున నాగర్కర్నూల్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ నందు శాశ్వత సభ్యత్వం కలిగిన అందరు సభ్యులు మరియు ప్యాట్రన్, వైస్ ప్యాట్రన్, లైఫ్ అసోసియేట్ సభ్యత్వం కలిగిన సభ్యులందరూ సమావేశమునకు హాజరు కాగలరు. ఈ సమావేశము నందు రెడ్ క్రాస్ కార్యక్రమాల గురించి జిల్లా చైర్మన్ గారి సూచనలతో కార్యదర్శి రెడ్ క్రాస్ కార్యక్రమాల గురించి వివరించడం జరుగుతుంది. సభ్యులందరూ ఈ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యొక్క సర్వసభ్య సమావేశానికి విధిగా హాజరై సూచనలు, సలహాలు ఇచ్చి జిల్లా రెడ్ క్రాస్ అభివృద్ధికి సహకరించి కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ శ్రీ కడారి చంద్ర శేఖర్ రెడ్డికి గౌరవ డాక్టరేట్ ప్రధానం




కర్మన్ఘాట్ జూన్ 5 (నగర నిజం) ప్రఖ్యాత విద్యావేత్త, వ్యవస్థాపకుడు మరియు సామాజిక సంస్కర్త శ్రీ కడారి చంద్ర శేఖర్ రెడ్డికి USA టెక్సాస్,డల్లాస్‌లోని దేస్ప్రింగ్ థియోలాజికల్ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకమైన "గౌరవ డాక్టరేట్ అవార్డు – 2025"ను ప్రదానం చేసింది. ఈ అవార్డును జూన్ 4, 2025న హైదరాబాద్‌లోని సూర్య లోక కాంప్లెక్స్‌లో చైర్మన్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఎం వరప్రసాద్ గారు ప్రదానం చేశారు.విద్య మరియు సామాజిక సేవలకు శ్రీ చంద్రశేఖర్ రెడ్డి చేసిన అద్భుతమైన కృషిని ఈ గౌరవప్రదమైన గుర్తింపు సత్కారం జరిగింది. లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ వ్యవస్థాపక చైర్మన్‌గా, ఆయన వివిధ శాఖలలో గత 25 సంవత్సరములుగా 10,000 మందికి పైగా విద్యార్థులకు సాధికారత కల్పించారు. సమ్మిళిత విద్య పట్ల ఆయన నిబద్ధత వెనుకబడిన పిల్లలకు అందించే విస్తృత మద్దతులో ప్రతిబింబించింది .శ్రీ చంద్రశేఖర్ రెడ్డి సేవలు విద్యకు మించి విస్తరించి ఉన్నాయి, వాటిలో సామాజిక ఆవిష్కరణ, వ్యవసాయం ఆధారిత అనుభవపూర్వక అభ్యాసం మరియు చట్టపరమైన వాదన ఉన్నాయి. విద్వాస్ కిడ్స్ స్కూల్స్ మరియు అమృతవనం అగ్రి ఫామ్ స్కూల్ నడిపిస్తున్నారు.

# రైతుల పాలిట వరం భూభారతి : ఎమ్మెల్యే




ఇబ్రహీంపట్నం, జూన్ 5 ( నగరనిజం ) : భూ రికార్డులలో తప్పులను సరిదిద్దడానికి రైతులకు మెరుగైన సేవలను అందించడానికి భూభారతి చట్టం తీసుకొచ్చినట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గురువారం మంచాల మండల పరిధిలోని తాళ్లపల్లిగూడలో జరిగిన భూభారతి అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భూభారతి పోర్టల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల వ్యవసాయ భూముల నిర్వహణ కోసం భువివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం ప్రారంభించినట్లు తెలిపారు. భూ భారతి చట్టంతో రైతులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో నిర్వహిస్తూన్న భూ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో అనంతరెడ్డి, తహశీల్దార్ ప్రసాదరావు, ఎంపీడీవో బాలశంకర్, కాంగ్రెస్ నాయకులు శేఖర్ గౌడ్, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, భూపతిగల్ల మహిపాల్, పాండురంగారెడ్డి, వీఆర్ వన్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజల సద్వినియోగం చేసుకోవాలి "డిప్యూటీ తహసీల్దార్ వినోద్ కుమార్ గౌడ్




మొయినాబాద్ ,జూన్ 05 (నగరనిజం) :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మొయినాబాద్ మండల డిప్యూటీ తహసిల్దార్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. మొయినాబాద్ మండల పరిధిలోని తొల్కట్ట గ్రామంలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు పరిష్కారానికి ఎంతో దోహదపడతాయని ఆయన తెలిపారు. భూభారతి ద్వారా భూముల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంగయ్య, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్ వెంకట్ రెడ్డి, నరసింహ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పాఠశాలలు పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లా జూన్ 5 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) :పాఠశాలలు పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలనిమెరుగైన విద్యాతో పాటు నాణ్యమైన భోజనం అందించాలని విద్యార్థులకు అందించే భోజనాన్ని ముందుగా అధికారులు రుచి చూడాలి, ఉపాధ్యాయులు సమయపాలన పాటించేలా చూడాలని ప్రతివారం విద్యాశాఖ పై సమీక్ష నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు.జూన్ 12వ తేదీ నుంచి ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల పునః ప్రారంభానికి అన్ని చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం లతో కలిసి విద్యాసంస్థల పునః ప్రారంభం పై విద్యాశాఖ, కేజీబీవీలు, ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ గురుకుల పాఠశాలల డిసిఓలు, సంక్షేమశాఖల జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలపై దిశా నిర్దేశనం చేశారు.

- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.......

ప్రతీ పాఠశాల, గురుకుల పాఠశాల, దాని పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, ప్రతీ క్లాస్ రూంను శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.వంటశాలల విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకొని శుభ్రంగా ఉంచాలన్నారు. వాటర్ ట్యాంకులను బ్లీచింగ్ చేయించి కడిగించాలని, మూత లేని ట్యాంకులకు మూతలు పెట్టించాలని, టాయిలెట్లకు డోర్, నల్లాలు, ఏర్పాటు చేసి పినాయిల్‌తో శుభ్రపర్చాలన్నారు.విద్యార్థులకు అందించే భోజనాన్ని ముందుగా సంబంధిత అధికారులు తిని రుచి చూసిన తర్వాతనే విద్యార్థులకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి పాఠశాలలో పరిశుభ్రతకు జిల్లా పంచాయతీ అధికారి కలెక్టర్ ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో ఉన్న పాఠశాలలకు కమిషనర్లు ఆదేశించారు. ప్రతిపాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యా తోపాటు నాణ్యమైన భోజనం వసతిని కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున సంక్షేమ శాఖల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఎస్సీ, ఎస్టీ మైనార్టీ, బీసీ గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా కృషి చేయాలని అన్నారు. మైనారిటీ గురుకుల పాఠశాలలో మెరుగైన సదుపాయాలు కల్పించడం జరిగిందని, మైనార్టీ సంఘాల పెద్దలతో విస్తృత ప్రచారం, అవగాహన కల్పించాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా రేపటి నుంచి చేపట్టబోయే బడిబాట కార్యక్రమంలో కూడా విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా అన్ని శాఖల అధికారులు సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మెరుగైన విద్యాబోధనే లక్ష్యంగా ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్య బోధన అందించాలని సూచించారు.పాఠశాలలకు ఉపాధ్యాయులు సమయ పాలన పాటించేలా చేయాలని సూచించారు.విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కామన్ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గురుకులు, సంక్షేమ వసతి గృహాలకు పంపిణీ చేసే సరుకున్న కూరగాయల టెండర్ ప్రక్రియలను పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు పంపిణీ చేసే పండ్లు, కూరగాయలు, స్కిన్లెస్ చికెన్ సరఫరా చేయాలని, ఏమాత్రం కల్తీ సరుకులు సరఫరా చేసినావిద్యార్థుల ఆరోగ్యంపై ప్రభావం చూపి వారి చదువుకు భంగం కలుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన వస్తువులనే సరఫరా అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. నాసిరకం సరుకులను సరఫరా చేసే టెండర్ దారులు, ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. పాఠశాలలకు సరఫరా చేసే బియ్యంలో నాణ్యమైన బియ్యాన్ని మాత్రం తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈనెల 10వ తేదీ నాటికి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని విద్యాసంస్థల విద్యార్థుల తరగతి వారీగా విద్యార్థుల సంఖ్య విద్యార్థులకు అందిస్తున్న వసతుల వివరాలను అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈసమావేశంలో డిప్యూటీ సిఈవో గోపాల్ నాయక్, డిఇఓ రమేష్ కుమార్, రామ్ లాల్, ఖాజా నాజిమ్ అలీ అప్సర్,డిపిఓ రామ్ మోహన్ రావు, వివిధ గురుకుల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బండోనిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళనిర్మాణానికి భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పసుల బుచ్చయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు జాల్లగుడం రాజు,



షాద్నగర్ ప్రతినిధి జూన్ 5 నగర నిజం: స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటిదాకా నిరుపేదలకు సొంతింటికలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకుడు పసుల బుచ్చయ్య అన్నారు. నందిగామ మండల పరిధిలోని బండోనీగూడ గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు జాలగూడెం రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పసుల బుచ్చయ్య ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పసుల బుచ్చయ్య మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చాక 70వ దశకంలో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ నిరుపేదలకు ఇల్లు ఇవ్వాలని ఉద్దేశంతో సొంతింటి కలను నెరవేర్చిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ప్రదీప్, మాజీ ఎంపిటిసి జట్టా శ్రీశైలం, ఇంద్రమ్మ ఇళ్ల గ్రామ కమిటీ అధ్యక్షులు జాలగూడెం ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు బొక్కల యాదయ్య, బండ శ్రీశైలం, కారోబార్ రాజు, మరియు పి రత్నం జె గోపాల్ పి చంద్రయ్య బి మల్లేష్ కే నరసింహ పి కుమార్ పి వీరయ్య, పి రాములు, తదితరులు పాల్గొన్నారు.



# నిందితులపై చర్యలు చేపట్టి, వెంటనే అరెస్ట్ చేయాలి..

**• కేవిపిఎస్, సిఐటియూ, ఎమ్మార్పిఎస్ ,ప్రజా సంఘాల నాయకులడిమాండ్**



నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 5::::వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం బెల్కటూర్ గ్రామంలో దళితుని పెళ్లి భరత్ ఊరేగింపుని అడ్డుకొని, దళితులపై దాడి చేసిన అగ్రకుల పెత్తందార్లను వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ.. జూన్ 9వ తేదీ సోమవారం తాండూర్ డీస్పీ కార్యలయం ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని కేవిపిఎస్, సిఐటియూ, ఎమ్మార్పిఎస్ ,ప్రజా సంఘాల నాయకులుడిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కేవిపిఎస్ ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. నిందితులను ఆదివారం లోపు అరెస్ట్ చేయకపోతే జూన్ 9వ తేదీ ఉదయం 10 గంటలకు తాండూర్ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుండి దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీగా బయలుదేరి తాండూర్ డీఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సొంత గ్రామంలో దళితులకు ఆలయ ప్రవేశం లేకపోవడం, దళితులు పెళ్లి చేసుకొని భారత్ నిర్వహిస్తున్న సమయంలో అగ్రకులస్తులు అడ్డుకోవడం చాలా దుర్మార్గమని అన్నారు. దళితులపై దాడులు జరగడం సిగ్గు చేటు అని అన్నారు. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిదులు స్పందించి.. నిందితులపై చర్యలు చేపట్టి, వారిని అరెస్ట్ వెంటనే చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో, ఎపిఓ




నగర నిజం తాండూర్ ప్రతినిధి జూన్ 5 :వికారాబాద్ జిల్లా యాలాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వివిధ అభివృద్ధి పనులపై, ఎన్ఆర్ఈజిఎస్ పై సమీక్ష సమావేశాన్ని ఎంపీడీవో పుష్పలత, ఏపీఓ జనార్దన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని, పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు రికార్డులను అప్డేట్ చేయాలని, టాక్స్ కలెక్షన్స్, తదితర అంశాలపై సమీక్ష చేసి వారికి సలహాలు సూచనలు చేశారు. గ్రామలలో నిర్వహిస్తున్న పనులు వంద శాతం పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా నిలబడి, వారికి నిలువ నీడ ఇవ్వాలన్న ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం: మెదక్ నియోజకవర్గ శాసన సభ్యులు మైనంపల్లి రోహిత్ రావు






మెదక్, బ్యూరో /నగర నిజం: సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, హౌసింగ్ పీడీ మాణిక్యం, డిపిఓ యాదయ్య, అన్ని మండలాల ఎంపీడీవోలు పంచాయతీ సెక్రెటరీ, ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులతో కలిసి మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులందరికి నిలువ నీడను కల్పించాలని గొప్ప ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశపెట్టిందన్నారు. దశలవారీగా లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతా యన్నారు. ఈ పథకంలో భాగంగా నిరుపేదలైన అర్హులకే ఇళు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు అనుగుణంగా ప్రతి మండలంలోని ఒక గ్రామం చొప్పున గత జనవరి 26న ప్రభుత్వం ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిందన్నారు. లిమాట నిలబెట్టుకున్న ప్రభుత్వంలికాంగ్రెస్ ప్రభుత్వమని శాసనసభ్యులుగా గెలిచి 14 నెలల్లోనే నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షిస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించామన్నారు. నియోజకవర్గంలో విద్యా వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ క్షేత్రస్థాయిలో సదుపాయాలు కల్పిస్తూ ప్రజలలో మమేకమై పనిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల సొంతింటి కల ఆశయాన్ని సాకారం చేసేందుకు గాను ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకొచ్చిందని ఇల్లు నిర్మించుకునే వారు ఇంటి నిర్మాణ సామాగ్రిని ఒకేసారి కొనుగోలు చేస్తే ఖర్చు తగ్గించుకోవచ్చు అన్నారు. మేస్త్రీలను కూడా స్థానికంగా ఆయా గ్రామంలో ఉన్నవారినే ఎంపిక చేసుకుంటే ఖర్చు తగ్గించుకోవచ్చని తెలియజేశారు. అదేవిధంగా ఇంటి నిర్మాణంలో కావలసిన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నందున ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారుఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు ప్రొసిడింగ్ పత్రం పొందినవారు వెంటనే పంచాయతీ సెక్రెటరీ సంప్రదించి మార్కింగ్ ముగ్గు పోసుకొని బేస్మెంట్ ప్రారంభించాలన్నారు. బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం పూర్తయితే లక్ష రూపాయలు, రూఫ్ లెవల్ స్థాయి దాటిన తర్వాత లక్ష రూపాయలు, స్లాబ్ పూర్తయ్యాక రూ. 2 లక్షలు, మొత్తం పనులు పూర్తయ్యాక మిగిలిన లక్ష రూపాయలతో కలిపి ఇలా మొత్తం రూ. 5 లక్షలను ప్రభుత్వం లబ్ధిదారులకు చెల్లిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత మండలాల ఎంపీడీవోలు పంచాయతీ సెక్రటరీలు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నవ వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకిరి ప్రభాకర్ రెడ్డి



**కల్వకుర్తి :నగర నిజం జూన్ 5 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) ఖానాపూర్ వాస్తవ్యులు సింగల్ విండో డైరెక్టర్ యాదయ్య గౌడ్ గురువారం నాడు ఆహ్వానం మేరకు కూతురి పెళ్లికి హాజరై నవ వధూవరులను ఆశీర్వదించిన దోకూరి ప్రభాకర్ రెడ్డి వారితోపాటు బోల యాదగిరి, బయ్య రవికుమార్, తుడుం శ్రీరాములు, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాయక్ మరియు కాంగ్రెస్ నాయకులు , అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.**

# వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు అజీజ్



రంగారెడ్డి జిల్లా: నగర నిజం జూన్ 5 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ వాస్తవ్యులు గోదా జంగయ్య యాదవ్ ఆహ్వాన మేరకు గురువారం నాడు కనిష్ట పుత్రుడు రాఘవేందర్ యాదవ్ సాహితి శిరీష- వివాహం కడ్తాల్ ఎంబీఏ గార్డెన్ లో జరిగిన వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎం.ఏ. అజీజ్,సింగల్ విండో మాజీ డైరెక్టర్ టి.కృష్ణయ్య గౌడ్, ఏం పాపయ్య, కె ఆంజనేయులు, హను మంతు, టీ రాఘవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మన భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి : జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ బ్యూరో/నగర నిజం: గురువారం అల్లాదుర్గ్ మండలం సీతానగరం గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న అనంతరం , పర్యావరణాన్ని పరిరక్షించడంలో భాగంగా మొక్కను నాటారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ మొక్కలు మానవాళి మనుగడకు దోహదపడతాయని కాలుష్యం నియంత్రించడం ఆహ్లాదకరమైన వాతావరణం అందిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారుప్రతి సంవత్సరం జూన్ 5న జరుపుకునే ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఈ సంవత్సరం “ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేద్దాం” అనే నినాదంతో ప్రకటించారని తెలిపారు.

**• పర్యావరణ ప్రాధాన్యత,**

ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలనే అంశాలపై మరింత ఫోకస్ చేయాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలుగుతున్న నష్టం గురించి వివరించారు. ప్లాస్టిక్కు ప్రత్యామ్నాయాలను ఉపయోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన కార్యక్రమం



కొండపాక మండలం, జూన్, 5 ,(నగర నిజం): అంకిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటడం జరిగింది, పేపరు ప్లేట్లకు బదులుగా మోతుకు ఆకులలొ భోజనాలు చేయడం మూలంగా అనారోగ్యానికి గురికాకుండా కాన్సర్ భాది నుండి కాపాడుకోవడానికి అవకాశాలు ఉంటాయని పిలువు ఇవ్వడం జరిగింది. ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుంది. చెట్లు నాటడం వలన మానవ జీవన ప్రమాణానికి మెరుగుపడుతుందని ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలని పచ్చని ప్రకృతిని పెంచాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గజవెల్లి సుదర్శన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గ్రామ అధ్యక్షుడు తాళ్లపల్లి అంజయ్య గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తాళ్లపల్లి రాజు, గ్రామ కార్యదర్శి, కారోబారి, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదింటి పిల్లకు పుస్తే మట్టెలు పంపిణీ



కుకునూరు పల్లి మండలం, జూన్ ,5,(నగర నిజం): అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రామచంద్రపురం దుర్గవ్వ మనుమరాలు అమ్మానాన్నలు లేని పేదింటి పిల్లలకు అలయన్స్ క్లబ్ కుకునూరు పల్లి టౌన్ అధ్యక్షులు జోనల్ అధ్యక్షులు ,కుకునూరు పల్లి మాజీ సర్పంచ్ జయంతి నరేందర్ ఆధ్వర్యంలో, రామచంద్రాపూర్ సర్పంచ్ రెడ్డమైన కనకయ్య, ఆధ్వర్యంలో పుస్తె మట్టల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మల్లం ఐలయ్య ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**• గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి**



జగదేవపూర్ మండలం , జూన్, 5,(నగరనిజం): దౌలాపూర్ గ్రామానికి చెందిన బరిగే లలిత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ ఏఎంసీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాచమల్ల ఉపేందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జూపల్లి భాస్కర్, మృతురాలు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన మనో ధైర్యం తో ఉండాలని తెలిపారు. అనంతరం మృతురాలు కుటుంబానికి రూ. 3,000/- ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా మాజీ ఎంపీటీసీ బరిగే లింగం, బొల్లు పెద్దులు ,వార్డ్ సభ్యులు ఈరమైన దేవేందర్, ముక్కెర భాస్కర్ ,కేశమైన మహేందర్ యాదవ్, జయరాములు, దెశెట్టి జహంగీర్, తదితరులు ఉన్నారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించన

**• జీ కె ఆర్ ఫౌండేషన్ చైర్మన్ -కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్**





మహబూబ్నగర్ జిల్లా: నగర నిజం జూన్ 5 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు ) దేవరకద్ర నియోజకవర్గం గురువారం నాడు ఆహ్వానం మేరకు పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న కోయిల్ సాగర్ గ్రామ వాస్తవ్యులు కాసారం అనసూయ చెన్నయ్య కుమారుడు ప్రవీణ్ కుమార్ వివాహానికి మరియు అడవి అజిలాపురం నక్క ఆంజనేయులు కుమారుడు వివాహానికి మరియు పెద్ద రాజమూర్ గ్రామ వాస్తవ్యులు ఎర్రోళ్ల పుష్పలత సత్యనారాయణ గార్ల పుత్రిక మాన్విక గార్ల వివాహానికి మరియు వివిధ వివాహ శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోన రాజశేఖర్ ,, మండల ఓబీసీ అధ్యక్షులు గోపాల్ , కోయిల్ సాగర్ మాజీ సర్పంచ్ వెంకటేష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హన్మేషా చారి , కోయిల్ సాగర్ గ్రామ అధ్యక్షులు నాగిరెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు కథలప్ప , ఇట్టి కార్యక్రమంలో రాజు గౌడ్ , మోహన్ , ఖాజా పాషా , హనుమప్ప , వెంకటేష్ మరియు తదితరులు'కోన రాజశేఖర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# రైతులకు శాస్త్రవేత్తల నుంచి అవగాహన కార్యక్రమం

అబ్దుల్లాపూర్మెట్ మండలం, జూన్ 5,(నగరనిజం):రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం సందర్భంగా గౌరెల్లి గ్రామానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం (పీజేటీఎస్ఏయూ) నుండి శాస్త్రవేత్తలు రానున్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు గ్రామంలోని రైతులతో ప్రత్యక్షంగా సమావేశమై వ్యవసాయంలో ఎదురవుతున్న సమస్యలపై చర్చిస్తారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించే పద్ధతులు, సమకాలీన సాగు పద్ధతులు, పంటల నిర్వహణ, నేల ఆరోగ్యం, మార్కెట్ అభ్యాసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమం జూన్ 6వ తేదీ ఉదయం 8.30 గంటలకు గౌరెల్లి వార్డ్ కార్యాలయంలో నిర్వహించనున్నారు. కావున గౌరెల్లి రెవెన్యూ గ్రామానికి చెందిన రైతులందరూ సమయానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అబ్దుల్లాపూర్మెట్ మండల వ్యవసాయ అధికారి విజ్ఞప్తి చేశారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# సమాజ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం

● బడిబాట కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.



మెదక్ బ్యూరో /నగర నిజం:, 05 జూన్ 2025గురువారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని వీడియో సమావేశ హాల్లో బడిబాట కార్యక్రమం పై నిర్వహణ పై రివ్యూ కలెక్టర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రేపు బడిబాట కార్యక్రమం పై పంచాయతీ సెక్రెటరీ, ఉపాధ్యాయుల సమన్వయంతో గ్రామసభలు నిర్వహించి తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్య ప్రాముఖ్యత పై అవగాహన కల్పించాలని, అలాగే అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు ఈ గ్రామసభలో పాలు పంచుకునేలా చూడాలన్నారు. ప్రతి, బాల, బాలికలు పాఠశాలలో అడ్మిషన్ పొందేలా ప్రత్యేక శ్రద్ధతో బడి బాట నిర్వహించాలని,లిజూన్ 6 నుంచి జూన్ 19 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠశాలల్లో బాల బాలికల విద్యార్థినుల డ్రాప్ ఔట్ నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న బడిబాట కార్యక్రమంలో పాఠశాలలో బాలికల నమోదు శాతం పెంపొందించడం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, అన్ని ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో మరుగుదొడ్లు వినియోగంలో ఉండాలి. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ప్రతి ఇంటిని సందర్శించి పిల్లలంతా తప్పనిసరిగా పాఠశాలల్లో విద్యార్థులుగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని,ఇంటింటి సర్వే చేపట్టి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో నమోదు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలికలు ఎక్కడ డ్రాప్ ఔట్ కాకుండా చూడాలని, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సైతం బడిబాట కార్యక్రమంలో పాల్గొంటూ బాలికలు ఎక్కడ విద్యకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట బాలికల బాలికలు పదవ తరగతి ముగిసిన తర్వాత కూడా ఇంటర్ చదివేల వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి మండల సూపర్వైజర్ వారి పరిధిలో గల బాలికల పై శ్రద్ధ వహిస్తూ వారు చదువు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పట్టణాలలో వార్డు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడ బాల కార్మికులు తప్పకుండా చర్యలు తీసుకోవాలని, పిల్లలంతా తప్పనిసరిగా పాఠశాలలో నమోదు కావాలని అన్నారు. జూన్ 8 నుంచి జూన్ 10 వరకు 3 రోజులపాటు ఇంటింటికి తిరిగి పిల్లలందరూ పాఠశాలలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల వివరాలు సేకరించి ప్రతి గ్రామంలో గ్రామ రిజిస్టర్లు నమోదు చేయాలని అధికారులకు సూచించారు. జూన్ 06న ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి బడిబాట కార్యక్రమంలో జరిగిన పురోగతిని చర్చించాలని, జూన్ 07 ఇంటింటికి బడిబాట, జూన్ 11 న పాఠశాలకు సంబంధించి న వారితో సమావేశం నిర్వహించి విద్యార్థులందరినీ నేర్చుకోవాలి 12 తేదీ రోజు బడి ప్రారంభం చాలా గొప్పగా నిర్వహించాలని తెలిపారు. 13 నుండి 15 వ తేదీ వరకూ ప్రాథమిక విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించాలని విద్యాశాఖ అధికారి సూచించారు. జూన్ 16 న బాలికల విద్యా ప్రాముఖ్యతను వివరించాలని జూన్ 18న ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఐవిపి ప్యానల్ ద్వారా డిజిటల్ విద్యాబోధన విద్యార్థులకు ప్రారంభించాలని, విద్యార్థులచే మొక్కలు నాటించాలని, జూన్ 19న క్రీడ పోటీలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, ఇంటర్మీడియట్ అధికారి మాధవి,, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వెల్ఫేర్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

● శ్రమదానం పాటిస్తూ మొక్కలు నాటిన

● జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్






వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 5 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు ) వనపర్తి జిల్లా గురువారం నాడు అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆటవీశాఖ ఆధ్వర్యంలో ఎకో పార్క్ దగ్గర ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ ఐపిఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని వనపర్తి అదనపు కలెక్టర్ యాదయ్య గారితో కలిసి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం వనపర్తి పట్టణంలోని ఏకో పార్క్ పరిసర ప్రాంతాలను శ్రమదానం శుభ్రం చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అధునాతన విజ్ఞానం విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో మనిషి తన ముగడకు కావలసిన చాలా వాటిని యంత్రాల సహాయం ద్వారా అందిపుచ్చుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో కర్మాగారాలు ఫ్యాక్టరీలు వాహనాల వల్ల కొంత కాలుష్యం ఏర్పడటం సహజం.కానీ వాటిని అధిగమించే ప్రత్యామ్నాయ మార్గాలు ఎన్నో ఉన్నాయి. అందులో ప్రధానంగా మొక్కలు నాటడం పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవడం శాస్త్రవేత్తల సూచనలు పాటించడం మన కనీస బాధ్యత గుర్తుంచుకోవాలని వివరించారు. వని అంటే నీరు అని నీరు సమృద్ధిగా ఉండటం వల్ల వనపర్తికి ఆ పేరు వచ్చి ఉంటుందని తెలిపారు.జిల్లా అదనపు కలెక్టర్ యాదయ్య గారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి ఇంటి పరిసర ప్రాంతాలలో కనీసం మూడు మొక్కలనైనా నాటి పెంచి పెద్ద చేయాలని సూచించారు.ప్రభుత్వ సేవకులపై ఎల్లప్పుడూ ఆధార పడకుండా తమ వీధులను తాము శుభ్ర పరుచుకునే శ్రమదానం నెలలో ఒక్కసారైనా చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా అటవీ శాఖ అధికారి నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ.మన జిల్లా సస్యశ్యామలంగా ఉండాలంటే ప్రధానంగా నీటి వనరులకోసం భూగర్భ జలాలను పెంచుకోవాలని అన్నారు. అందుకు చెట్లను పెంచడమే అసలైన మార్గమని పేర్కొన్నారు.ప్రతి ఇంటికి ఇంకుడుగుంటలు ఉండాలని అన్నారు.అనంతరం అధికారులు,ఉద్యోగులు సామాజిక కార్యకర్తలు మున్నగువారు పర్యావరణ అవగాహన ర్యాలీ ఏకో పార్క్ నుండి మర్రికుంట వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వనపర్తి అదనపు కలెక్టర్, యాదయ్య, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్, వెంకటేశ్వర్లు, అటవీ శాఖ ఫారెస్ట్ రేంజ్ అధికారి, నిఖిల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్,వనపర్తి సీఐ, కృష్ణయ్య రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, శ్రీనివాస్, అప్పలనాయుడు, నిస్వార్థ ఆర్గనైజేషన్ సభ్యులు, స్నేక్ సొసైటీ సభ్యులు, అటవీ శాఖ అధికారులు,సిబ్బంది, పోలీస్ అధికారులు, సిబ్బంది, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నాగోల్ డివిజన్‌లో ఆస్వాద్ కిచెన్ రెస్టారెంట్ ఘన ప్రారంభం









నాగోల్ ,నగర నిజం, జూన్ ,5 : నాగోల్ డివిజన్ బండ్లగూడ ఫతుల్లాగూడ రోడ్‌లో ఆస్వాద్ కిచెన్ రెస్టారెంట్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. కొత్త తరహాలో, కుటుంబాలతో రాగలిగే రీతిలో రూపొందించిన ఈ రెస్టారెంట్‌ను నిర్వాహకులు తమ కుటుంబ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన చేస్తూ ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇస్తూ, రుచికరమైన వంటకాలు వినియోగదారులకు అందించడమే తమ లక్ష్యమన్నారు. ఆస్వాత్ కిచెన్‌లో బ్రేక్‌ఫాస్ట్, లైవ్ రైస్, టిఫిన్స్, బిర్యానీ, చైనీస్ వంటకాలు, కర్రీలు ప్రత్యేక ఆకర్షణగా ఉండనున్నాయని తెలిపారు. అంతేకాకుండా చిన్న పెద్ద అన్ని రకాల కార్యక్రమాలకు క్యాటరింగ్ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.స్థానికులకు అత్యుత్తమమైన భోజన అనుభూతిని కలిగించే ఉద్దేశంతో ఈ రెస్టారెంట్‌ను ప్రారంభించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. కార్యక్రమానికి స్థానికులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై అభినందనలు తెలిపారు.

# లోటస్ లాప్ స్కూల్ అధినేత కడారి చంద్ర శేఖర్ రెడ్డికి గౌరవ డాక్టరేట్






సరూర్నగర్/నగర నిజం : తెలంగాణ ప్రఖ్యాత విద్యావేత్త, వ్యవస్థాపకుడు సామాజిక సంస్కర్త కడారి చంద్ర శేఖర్ రెడ్డికి యు.ఎస్.ఏ టెక్సాస్, డల్లాస్‌లోని డేస్ప్రింగ్ థియోలాజికల్ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకమైన గౌరవ డాక్టరేట్ అవార్డు - 2025ను ప్రదానం చేసింది. ఈ అవార్డును ఈనెల 24వ తేదీ, 2025న హైదరాబాద్‌లోని సూర్య లోక కాంప్లెక్స్‌లో జి.ఎస్ హెచ్.ఎస్.టి.ఎ చైర్మన్ వ్యవస్థాపకుడు డాక్టర్ ఎం వరప్రసాద్ ప్రదానం చేశారు.విద్య, సామాజిక సేవలకు చంద్రశేఖర్ రెడ్డి చేసిన అద్భుతమైన కృషిని గుర్తించి ఈ డాక్టర్ ఇవ్వడం జరిగింది. లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ వ్యవస్థాపక చైర్మన్‌గా ఆయన వివిధ శాఖలలో గత 25 సంవత్సరములుగా 10,000 మందికి పైగా విద్యార్థులకు సాధికారత కల్పించారు. చంద్రశేఖర్ రెడ్డి సేవలు విద్యకు మించి విస్తరించి ఉన్నాయి. ఈ క్రమంలోనే ఆయనకు డాక్టర్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కడారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ డాక్టరేట్ అందుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. నా పూర్వజన్మ సుకృతం అని అన్నారు. తను చేసిన కృషికి చాలా మంచి ఫలితం దక్కిందని ఈ అవార్డు తనకు ఎంతో భవిష్యత్తులో ఇంకా సమాజానికి ఏదో చేయాలని ప్రోత్సాహం ఇస్తుందన్నారు. తనకి డాక్టరేట్ అందించిన యూఎస్ఏ టెక్సాస్, డల్లాస్, డెస్ప్రింగ్ థియలాజికల్ విశ్వవిద్యాలయానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా డాక్టర్ అలేటి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు



చిట్యాల రూరల్ / నగర నిజం : పవన్ సాయి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ అలేటి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని చిట్యాల మండలంలోని ఎలికట్టె గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువజన నాయకుడు ఉయ్యాల ప్రశాంత్ గౌడ్ గురువారం ఆయనను హైదరాబాద్ ఎల్ బీనగర్ లోని ఆసుపత్రిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కారించి మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ నిండు నూరేళ్లు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని మనఃస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. వైద్య రంగంలో మీరు నిరుపేదలకు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొండకింది నరేష్ రెడ్డి, ఉయ్యాల ప్రసాద్ గౌడ్, ఉయ్యాల మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా డాక్టర్ అలేటి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు





ఎల్బీనగర్ / నగర నిజం : ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ పరిధిలోని పవన్ సాయి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ అలేటి శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు గురువారం నాడు హాస్పిటల్ లో ఎంతో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు పలువురు ప్రముఖులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, వివిధ సంఘాల నాయకులు, బీసీ సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు నకిరేకల్, నల్గొండ , తుంగతుర్తి, హైదరాబాద్ ,రంగారెడ్డి జిల్లా, పలు జిల్లాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీనివాస్ గౌడ్ తో కేక్ కట్ చేయించి శాలువాలతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. అనంతరం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇక్కడికి విచ్చేసి తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మీ ఆదరణ అభిమానాలు ఎప్పటికీ ఇలాగే ఉండాలని అన్నారు.






# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చెట్లు నాటిన కాలం శెట్టి లయ



నాగోల్ / నగర నిజం : నాగోల్ డివిజన్ పరిధిలోని ఫత్తుల గూడా చెరువు దగ్గర బిజెపి అర్బన్ రంగారెడ్డిజిల్లా మహిళా మోర్చా జనరల్ సెక్రటరీ కాలం శెట్టి లయ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చెట్లు నాటడం జరిగింది. ఈ సందర్భంగా కాలంశెట్టిలయ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడం మన బాధ్యత అని అన్నారు. రోజురోజుకీ కాలుష్యం పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు తప్పకుండా చెట్లు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చంద్రశేఖర్, విగ్నేష్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించచన







● కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ కేతేపల్లి రవి

వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 5 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) పానుగల్ మండలంలో గురువారం నాడు ఆహ్వానం నాలు మేరకు పలు వివాహ వేడుకల్లో పాల్గొన కేతేపల్లి గ్రామానికి చెందిన గోపాల్ అలివేలమ్మ ఆహ్వానం మేరకు వారి కూతురు. వైష్ణవి నరసింహ్మా దంపతుల వివాహం సింగోటం లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ లో జరిగింది. అదేవిధంగా నిజామాబాద్ గ్రామంలో జరిగిన రవి -మమత వివాహ మహోత్సవాలకు హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన పానుగల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ కేతేపల్లి రవి కార్యక్రమంలో జూపల్లి యువసేన నాయకుడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విష్ణు.జయరాం. బీరయ్య నరసింహ్మా. దర్గయ్య. ఎల్లయ్య. జూపల్లి యువసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మద్రాస్ కాఫీ సెంటర్‌ను ఘనంగా ప్రారంభం







తుర్కయంజాల్, జూన్ 5 (నగర నిజం) : ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీ సమీపంలో సామ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మద్రాస్ కాఫీ సెంటర్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వెదర సికిందర్ రెడ్డి తదితర ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. వారు రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభోత్సవాన్ని శుభాకాంక్షలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు, యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడంలో ఈ కాఫీ సెంటర్ ఉపయోగపడుతుందని, ప్రాంతంలో మంచి సేవలందించే స్థలంగా ఇది అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. వ్యాపార అభివృద్ధికి ఇదొక మంచి ప్రారంభమని కొనియాడారు. నిర్వాహకులు మాట్లాడుతూ.. కస్టమర్లకు నాణ్యమైన కాఫీ, స్వచ్ఛమైన వాతావరణంతో మంచి సేవలందించేందుకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. తమ ఉత్పత్తులు ప్రతి వాడుకదారుని తృప్తిపరిచేలా ఉంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

## మనోహరాబాద్ పీహెచ్సీలో డ్రెస్సింగ్ చేశారు ...కుట్లు మరిచారు ...?

- జిల్లా వైద్యాధికారికి వాట్సాప్ లో ఫిర్యాదు చేసిన బాధితులు.






మెదక్ బ్యూరో /నగర నిజం: మనోహరాబాద్: వివరాల్లోకి వెళ్తే మెదక్ జిల్లా మనోహరపాడు మండల కేంద్రంలోని పీహెచ్సీలో డ్రెస్సింగ్ చేశారు కుట్లు మరిచారు అని జిల్లా వైద్యాధికారి కి వాట్సాప్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని పాలాట గ్రామస్తులు మీడియాతో తెలిపారు. బుధవారం 1 గంటలకు జాతీయ రహదారి రామాయపల్లి సమీపంలో బైక్ యాక్సిడెంట్ జరిగిందని బాధితుని ప్రభుత్వాసుపత్రికి తీసుకొని రాగా ఎటువంటి బీపీ షుగర్ తదితర టెస్టులు లేకుండానే ఫస్ట్ ఎయిడ్ చేయడం జరిగిందని. మూడు కుట్లు వేసే ఉన్నప్పటికీ వేయకుండా తూప్రాన్ సిహెచ్సి వెళ్లాలని మనోహరాబాద్ ప్రభుత్వ డాక్టర్ సిఫారసు చేయడం జరిగిందని , రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలు వీక్షించి ప్రజల ప్రాణాలు కాపాడేందుకుగాను ప్రభుత్వ దావకణాలు ఏర్పాటు చేస్తుంటే, డాక్టర్లు మాత్రం పట్టించుకోకపోవడంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. ప్రభుత్వ దావకానలో ఒక మండలానికి సంబంధించిన డాక్టర్ మనరాబాద్ మండలంలో చేయడం జరుగుతుందని పలువురు తెలిపారు. ప్రజల టాక్స్ ద్వారా వచ్చిన డబ్బులను ప్రభుత్వ ఉద్యోగులకు కేటాస్తుందని అధికారు తెలుసుకోవాలన్నారు. వాట్సాప్ ద్వారా జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు చేయడం జరిగిందని బాధితులు మీడియాతో తెలిపారు. మండల వైద్యాధికారిని వివరణ కోరగా డ్రెస్సింగ్ చేశామని కుట్లు వేయడానికి లోపల గాయం కావడం జరిగిందని, మెరుగైన చికిత్స కోసం సిహెచ్ కి వెళ్లాలని తెలపడం జరిగింది.

## ఘనంగా ఆస్కాని బాలరాజు దంపతుల 15 వ వివాహ వేడుకలు







వనపర్తి జిల్లా: నగర నిజం జూన్ 5 వనపర్తి జిల్లాలోని గురువారం నాడు తన నివాసంలోనే వివాహ రోజు కావున పోలీస్ ఉద్యోగి అస్కాని బాలరాజు - ఆస్కాని సుజాత గార్ల కుటుంబ సభ్యులు స్నేహితుల సభ్యుల సమక్షంలో ఘనంగా కేక్ కటింగ్ లో పాల్గొని 15 వ వివాహ వేడుకలు జరుపుకోవడం జరిగింది పలువురు వివాహ రోజున దంపతులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది పాల్గొన్నవారు కుటుంబ సభ్యులు బంధుమిత్రులకు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా నూతన ఎస్పీగా గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించిన డి.వి. శ్రీనివాస్ రావు ఐపీఎస్



మెదక్ బ్యూరో/ నగర నిజం: కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా పనిచేస్తూ బదిలీ పై మెదక్ జిల్లా కు వచ్చారు.ఇక్కడ ఉన్న ఎస్పీ ఉదయ్ కూమర్ రెడ్డి మే 31న పదవి విరమణ పొందిన విషయం తెలిసిందే, నూతన ఎస్పీ కి జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ ఆధ్వర్యంలో మెదక్ డియస్పి ప్రసన్న కుమార్ మరియు తూప్రాన్ డియస్పి. శ్రీ. నరేందర్ గౌడ్ మరియు సైబర్ క్రైమ్ డియస్పి. సుభాష్ చంద్ర బోస్ మరియు ఎఆర్ డియస్పి. రంగా నాయక్ మరియు జిల్లాకు చెందిన సీఐలు మరియు ఎస్సై లు పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు.

## పంచాయతీ కార్యదర్శిని సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు..



చౌదాపూర్ మండల ప్రతినిధి జూన్ 05(నగర నిజం ):చౌదాపూర్ మండల ఉత్తమ గ్రామపంచాయితీ కార్యదర్శిగా ఎన్నికైన చౌదాపూర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి రాజిరెడ్డిని గురువారం మండల యువజన కాంగ్రెస్ నాయకులు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి రాజిరెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యూవజన విభాగం మండల అధ్యక్షులు రాము మాట్లాడుతూ...చౌదాపూర్ గ్రామన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేస్తూ చౌదాపూర్ గ్రామన్ని ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్ది ఇంకా ఎన్నో ఉన్నతమైన అవార్డులు,ఉన్నతమైన పదవులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీం,గ్రామ కమిటీ అధ్యక్షుడు యాదయ్య, రాములు, చిన్నయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు గోపాల్, నర్సింలు,మణికంఠ,సాయి,బొర్రరమేష్,జంగయ్య,రాజు,రమేష్,తదితరుల పాల్గొన్నారు.

## కొమ్ము సరోజ కుటుంబానికి అండగా ఉంటాం

- నందివనపర్తి మాజీ సర్పంచ్ డాక్టర్ రాజునాయక్
- కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సాయం



ఇబ్రహీంపట్నం, జూన్ 5 ( నగరనిజం ) : ఆపదలో ఉన్న కుటుంబాలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని నందివనపర్తి మాజీ సర్పంచ్ వర్త్యవత్ డాక్టర్ రాజునాయక్ అన్నారు. యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన కొమ్ము సరోజ అనారోగ్యం కారణంగా మృతి చెందింది. గురువారం గ్రామస్థుల ద్వారా విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ డాక్టర్ రాజునాయక్ మృతురాలి కుటుంబ సభ్యులను తమ వంతుగా రూ.10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొమ్ము సరోజ మృతి చెందడం అత్యంత బాధాకరమని అన్నారు. ఆమె మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆపదలో ఉన్నవారు ఎవ్వరూ కూడా అధైర్య పడొద్దని తమ వంతుగా అండగా నిలుస్తామని చెప్పారు. కష్టాల్లో ఆపదలో ఉన్నవారికి తమ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. గ్రామంలోని పేదలకు ఆపదలో కష్టాల్లో చేదోడు వాదోడుగా ఉంటానని చెప్పారు. తమకు అందించిన ఈ సాయం ఆ కుటుంబానికి బాసటగా నిలుస్తుందన్నారు. కడు పేదరికంలో పుట్టిన కుటుంబాలను మానవతావాదులు అదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సరోజ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. పేదల కష్టసుఖాల్లో తోడుగా నీడగా అండగా నిలుస్తున్న రాజునాయకును గ్రామస్థులు, పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొండాపురం శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ ఫార్మర్ బుడ్డిని వెంటనే తొలగించాలి : పంది జయరాజ్



ఇబ్రహీంపట్నం, జూన్ 5 ( నగరనిజం ) : యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో చర్చి ప్రహరీగోడకు ఆనుకొని ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ను వెంటనే తొలగించాలని వైఎస్ఆర్ యువసేన జిల్లా అధ్యక్షులు పంది జయరాజ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... చర్చి ప్రహరీ గోడకు ఆనుకొని ఉండటం వల్ల గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. వర్షాలు పడినప్పుడల్ల ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చర్చిని ఆనుకొని ఉండటం వల్ల చర్చి సభ్యులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి ఇబ్బంది కరంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ను ఇక్కడి నుండి వేరే చోటికి తరలించాలని కోరారు. అందుకు సంబంధించిన అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. లేని పక్షంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన విద్యుత్ అధికారులే బాధ్యత వహించాలని ఆయన అన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- కేశంపేట్ మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా, జూన్ 5 ( నగరనిజం ) : మానవాళి మనుగడకు మూలాధారమైన చెట్లను పెంచి మన జీవితాలను మనమే రక్షించుకుందామని కేశంపేట్ మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. గురువారం వనమహోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మన భవిష్యత్తు బాగుండాలంటే ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణలో మొక్కలు నాటుకోవాలని పిలుపునిచ్చారు. కాలుష్య రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. మొక్కల పెంపకంతో వాతావరణ సమతుల్యతను కాపాడవచ్చని కోరారు. అడవులను రక్షించుకోవాల్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించుకోవాలని సూచించారు.

## నర్సప్పగూడ మాజీ సర్పంచ్ జన్మదిన శుభాకాంక్షల తెలిపిన సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్



షాద్నగర్ ప్రతినిధి జూన్ 5 నగర నిజం నందిగామ మండల పరిధిలోని చేగుర్ సింగిల్విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్ ఆధ్వర్యంలో నరసప్పగూడ మాజీ సర్పంచ్ గోవింద్ అశోక్ జన్మదిన సందర్భంగా పూలమాలలతో శాలువలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్ తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ కాట్నా బాలరాజ్, వెంకమ్మగూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు గొల్లపల్లి విజయ్, నర్సప్పగడ్డ సిటీ కేబుల్ ఆపరేటర్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# యాచారం మండలంలో స్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో వికసిత కృషి సంకల్ప అభియాన్ ప్రత్యేక కార్యక్రమం











యాచారం, జూన్ 5, (నగర నిజం):ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలో స్థిర వ్యవసాయాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో వికసిత కృషి సంకల్ప అభియాన్ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. రైతులు, అధికారులు, పరిశోధకులు, యువ నిపుణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమం పర్యావరణ హిత వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంపొందించడంలో కీలకంగా నిలిచింది.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రఘునాథ్ మాట్లాడుతూ, "ఉత్పాదకతతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే విధంగా రైతులకు జ్ఞానం, సాధనల ద్వారా సామర్థ్యం కల్పించడమే మా లక్ష్యం" అని తెలిపారు.డాక్టర్ ప్రియ గురవ్ మాట్లాడుతూ, "రసాయనాల వినియోగాన్ని తగ్గించి, మట్టి ఆరోగ్యం మెరుగుపరచడం ద్వారా స్థిర వ్యవసాయాన్ని సాధించవచ్చు. ఇందులో విద్య, కొత్త ఆవిష్కరణలు, ప్రజల భాగస్వామ్యం కీలకం" అని వివరించారు.కేంద్ర మెట్ట వ్యవసాయ పరిశోధనా సంస్థ ప్రతినిధి పి. రామకృష్ణ మాట్లాడుతూ, "ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంలో మా యాత్రను అనుసంధానం చేయడం ద్వారా భూమి రక్షణ, భవిష్యత్ తరాల సంక్షేమం అనే విషయాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లగలుగుతున్నాం" అన్నారు.డాక్టర్ దిలీప్ మాట్లాడుతూ, "వికసిత కృషి సంకల్ప అభియాన్ ద్వారా గ్రామీణ సమాజాన్ని వ్యవసాయ అభివృద్ధిలో భాగస్వాములుగా మార్చే ప్రయత్నం జరుగుతోంది" అని వివరించారు.డాక్టర్ గౌతమ్ వీర్ చౌహాన్ మాట్లాడుతూ, "వ్యక్తుల సంక్షేమంతో పాటు పర్యావరణ పరిరక్షణ దిశగా సమగ్ర ప్రణాళికలను అమలు చేయడమే ఈ యాత్ర ఉద్దేశ్యం" అన్నారు. కేంద్ర మెట్ట వ్యవసాయ పరిశోధనా సంస్థకు చెందిన కృష్ణి విజ్ఞాన కేంద్రం బృందం ౧ డాక్టర్ ప్రియ, డాక్టర్ గౌతమ్, డాక్టర్ దిలీప్, పి. రామకృష్ణ కలిసి యాచారం మండలంలోని వెంకటేశ్వర తండాలో సామూహిక వృక్షారోహణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న డబ్ల్యూ.ఓ.టి.ఆర్. అనే స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఎం. కృష్ణ, చెన్నయ్య సమన్వయంతో చేపట్టారు. ఇందులో సుమారు 200 మంది రైతులు, యువ నిపుణులు పాల్గొన్నారు.డబ్ల్యూ.ఓ.టి.ఆర్.కు చెందిన పరిశోధకులు డాక్టర్ దీపక్, డాక్టర్ ఇమ్రాన్ ఖాన్, కె. ఈశ్వర్ (హైదరాబాద్)తో పాటు నాబార్డ్ ప్రతినిధి హర్ష రాఘురామ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా ప్రకృతి వనరుల సంరక్షణ, ఆహార భద్రతను సమతుల్యంగా కాపాడడంలో రైతుల పాత్ర ఎంత ముఖ్యమైనదో స్పష్టంగా వెల్లడైంది. మొత్తం 3 మండలాల్లోని 9 గ్రామాల నుంచి 1246 మంది పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంపై బీజేపీ అసంతృప్తి సభను మధ్యలోనే ముగించడాన్ని తప్పుబట్టిన

## డిప్యూటీ ఫ్లోర్ లీడర్ నర్సింహ్మ రెడ్డి



హైదరాబాద్, జూన్ 6, (నగర నిజం) :జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో నగరంలో నెలకొన్న ప్రజాప్రయోజన సమస్యలపై బిజెపి కార్పొరేటర్లు ప్రస్తావించిన సందర్భంగా, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.కౌన్సిల్ ముగిసిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, మేయర్ సభను రాత్రి 10 గంటల వరకు కొనసాగిస్తామని చెప్పినప్పటికీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలకు చెందిన 10 మంది సభ్యులు సభకు హాజరుకాకపోవడంతో, బిజెపి తరఫున హాజరైన 30 మంది కార్పొరేటర్లు ఉన్నప్పటికీ కేవలం 7 గంటలకే సభను ముగించడాన్ని ఆయన నిరసించారు.నగరంలో మౌలిక వసతులు, డ్రైనేజీ, రోడ్లు, కచరా నిర్వాహణ వంటి అనేక సమస్యలు ఉన్నా, వాటిపై చర్చ జరగకుండా ఇతర పార్టీల నాయకులు సభను వదిలిపెట్టడం విచారకరమని ఆయన విమర్శించారు. మేయర్, అధికారులు బిజెపి కార్పొరేటర్లు లేవనెత్తిన సమస్యలపై సత్వరంగా స్పందించి, పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చే ఆర్జీదారులతో సౌమ్యంగా వ్యవహరించాలి




మేడ్చల్-మల్కాజ్‌గిరి/ నగరనిజం: భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చే ఆర్జీదారులతో సౌమ్యంగా వ్యవహరించాలని, చొరవ తీసుకొని వారికి అవసరమైన సలహాలు, సూచనలను అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి అన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భాగంగా గురువారం శామీర్పేట్ మండలంలోని పొన్నాల గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సును కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డితో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారంలో ఎలాంటి అలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించి రైతులకు ప్రభుత్వం పై భరోసా కల్పించాలని, భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించాలని అన్నారు. సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే ఆన్‌లైన్ లో నమోదు చేయాలని, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు. ఈ సదస్సుల ద్వారా రెవెన్యూ రికార్డ్ లను సక్రమంగా నిర్వహించుటకు అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులు ఏవిధంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారని రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్జీలను నిర్దేశిత కోడ్‌లలో నమోదు చేయాలని, రైతులకు సంబందిత డాక్యూమెంట్లను జతచేయాలని తెలియజేయాలన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అయినట్లు దృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకోని, ప్రభుత్వ భూముల పరిరక్షణకై పాటుపడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ఆర్జీలు సమర్పించిన ప్రతి దరఖాస్తుదానికి రశీదులు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ తహసీల్దారు యాదగిరిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

NN
NEWS
నగరనిజం